# ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక

# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



గురువారం 27 జూన్ 2024 , పేజీలు 10


## కొండల్లో గిరిదేవుడు

- సొరంగంలో వింత ఆకృతులు
- పాండవులు ఏలిన ప్రాంతంగా ప్రసిద్ధి
- చూడతరమా అర్జున్ లొద్ది సొరంగం



తిర్యాని,జూన్26,సూర్య మేజర్ న్యూస్:

గిరిజనుల కట్టుబొట్టు జీవన విధానంలాగే వారి ఆచార వ్యవహారాలు ఆరాధన తీరు కూడా ప్రత్యేకత ఉంటుంది. తిర్యాని మండలంలోని రోంపల్లి సమీపంలో గల దట్టమైన అటవీ ప్రాంతంలో ఒక గుట్టపై ఉన్న సొరంగం పలువురుని ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఈ సొరంగాన్ని ఇక్కడి ప్రజలు అర్జుని దేవాలయంగా భావిస్తారు. అంతేగాక ఈ సొంరంగానికి సమీపంలో ఉన్న గ్రామానికి అర్జున్ లొద్ది అని నామకరణం చేశారు. మండలంలోని గిరిజనులే కాకుండా గిరిజనేతరులు కూడా ఈ సొరంగం వద్దకు వచ్చి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారు. పాండవులు అరణ్యావాసం సమయంలో పంచ పాండవులు ఈ అటవీ ప్రాంతంలో సంచరించారని ఆసమయంలో పాండవులలో ఒకడైన భీముడు ఒక గిరిజన స్త్రీని వివాహం చేసుకుని ఈ ప్రాంతాన్ని పరిపాలించాడాని ఇక్కడి గిరిజనులు విశ్వసిస్తారు. కాగా ఈ సొరంగంలోకి వెళ్ళాలంటే అక్కడి స్థానిక పూజారిని తీసుకుని లైట్ల సహాయంతో వెళ్లాల్సి ఉంటుంది. సొరంగం లోపలికి కొంతదూరం వెళ్ళాకా ఊపిరి ఆడక భయపడిపోయి వెనక్కు రావల్సిందే. ఈ సొరంగం ఎంతదూరం ఎక్కడి వరకు ఉన్నది ఇప్పటి వరకు ఖచ్చితంగా ఎవరికి తెలియదు. ఈ సొరంగం లోపలిభాగానికి వజ్రపు మెరుగు ఉంటుందని, ఒక స్థంభం అయితే దేదివ్యమానంగా మెరుస్తూ ఉంటుందని చాలా మంది చెబుతూ ఉంటారు. అలాగే ఈ సొరంగంలో ఎన్నో దా ంే ు ల ు ఉన్నాయి. ఇందులో ఏదారి ఎటు వెళ్తుందో ఎవరికి తెలియదు. అలాగే ఈ సొరంగం లోపల ఆవు పొదుగు లాంటి ప్రదేశం కనిపిస్తుంది. దాని క్రింద చేయిపెడితే అదృష్టవంతుల చేతిలో క్షీరదారలు కురుస్తాయని ప్రతీతి. ఈ సొరంగం ముందర స్నానాల కొలను ఉంటుంది. ముఖ్యంగా ఇక్కడి ప్రజలు తమ పంట చేన్లలో విత్తనాలు వేసే సమయంలో అలాగే పంటలను కోసిన తర్వాతా ఇక్కడికి వచ్చి పండగ చేసుకోవడం ఆనవాయితీ. కాగా వర్షాకాలంలో పంటలకు అనుగుణంగా వర్షాలు కురువని సమయంలో రైతులు ఇప్పటికి ఇక్కడికి వెళ్ళి పూజలు చేస్తారు. చాలా సందర్భాల్లో కొన్ని రోజులుగా కురువని వర్షం వారు మొక్కులు చెల్లించుకుని ఇంటికి వచ్చే క్రమంలోనే వర్షాలు కురిసాయని చాలా మంది చెబుతూ ఉంటారు. ఈ సొరంగం వద్దకు సరియైన నియమాలు పాటించకుంటే వారికి తీనెటీగలు తగిన బుద్ధి చెబుతాయని గిరిజనుల నమ్మకం. ఈ సొరంగం వద్దకు మన రాష్ట్రం వారే కాకుండా మహారాష్ట్ర నుండి కూడా వచ్చి మొక్కులను చెల్లించుకుంటారు. ప్రభుత్వం ఈ స్థలాన్ని పర్యాటక కేంద్రంగా గుర్తించి అన్నిసౌకర్యాలను కల్పించి అభివృద్ధి పరచాలని ప్రజలు కోరుతున్నారు.



మాదకద్రవ్య రహిత

## జిల్లాగా తీర్చిదిద్దుదాం

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,జూన్ 26, సూర్య మేజర్ న్యూస్ :** మంచిర్యాలను మాదకద్రవ్యాలు, గంజాయి, మత్తు పదార్థాల




రహిత జిల్లాగా సమిష్టిగా తీర్చిదిద్దుదామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తా నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం వరకు తలపెట్టిన ర్యాలీని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా సంక్షేమాధికారి కె.చిన్నయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, ఆబ్కారీ- మద్యనిషేధ శాఖ అధికారి నందగోపాల్,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శైలజలతో కలిసి జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల విక్రయం, వినియోగాలను నిరోధించడంలో భాగంగా మిషన్ పరివర్తన కార్యక్రమాన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. తరువాయి.. 4లో

## డ్రగ్ రహిత సమాజాన్ని తయారు చేయాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**ఆసిఫాబాద్ ప్రతినిధి 26 జూన్ సూర్య మేజర్ న్యూస్ :** మాదకద్రవ్య రహిత సమాజం తయారు చేయాలని ప్రిన్సిపల్, జిల్లా న్యాయమూర్తి ఎంవి రమేష్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన మిషన్ పరివర్తనలో భాగంగా జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో లోని సమావేశమందిరంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, సీనియర్ సివిల్ జడ్జి యువరాజ, సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబుతో కలిసి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ యువత 3 ఎల్ (లవ్, లస్ట్, లిక్కర్) పట్ల అప్రమత్తంగా ఉ ండాలన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు మాదకద్రవ్యాలు యువతపై ఎక్కువ ప్రభావం చూపుతున్నాయని అన్నారు. చదువు కంటే సంస్కారం గొప్పదని యువత సంస్కారం నేర్చుకోవాలన్నారు. కోర్టుకు వచ్చే అనేక కేసులు మాదకద్రవ్యాలతో ముడిపడి నేరాలు చేస్తున్నవే అని గుర్తుచేశారు. మాదకద్రవ్యాలకు అలవాటైన వారిని నివారించేందుకు ప్రత్యేకంగా జిల్లాలో చికిత్స కేంద్రం ఉందని వారిని రక్షించడానికి ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే మాట్లాడుతూ మాదకద్రవ్యాలు తీసుకోవడం మొదట సరదాగా మొదలై తర్వాత అలవాటుగా మారి ప్రాణాన్నే హరిస్తుందన్నారు. జిల్లాలో అన్ని శాఖల సమన్వయంతో మాదక ద్రవ్యాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాలు ఒకసారి వాడితే బానిస కావలసి వస్తుందన్నారు. యువత అప్రమత్తంగా ఉండి గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. తాత్కాలిక ఆనందాన్ని విడనాడాలన్నారు. జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో తొంభై శాతం నేరాలు సెల్ ఫోన్లు, నార్కోటిక్స్ వాడడం వల్లనే జరుగుతున్నాయని అన్నారు. వాటిని నివారించగలిగితే నేర నియంత్రణ సాధ్యమవుతుందని, దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు మాట్లాడుతూ జిల్లాలోని దహెగం మండలంకు చెందిన చిన్నారిపై జరిగిన అత్యాచార సంఘటనలో కూడా గంజాయి ప్రధాన పాత్ర వహించిందని గుర్తు చేశారు. ప్రజల్లో అవగాహన లేకపోవడంతో గ్రామాల్లో కూడా పెద్ద ఎత్తున మాదకద్రవ్యాలు దొరుకుతున్నాయని, దీనితో కుటుంబాలు రోడ్డున పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ నుండి కొమరం భీమ్ చౌక్ మీదుగా గాంధీ చౌక్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారుఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, డి.ఎస్.పి సదయ్య జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య

గురువారం 27 జూన్ 2024

ప్రజలకు ఇచ్చిన హామీలను

## అమలు చేయడంలో ఎమ్మెల్యే విఫలం

**- బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి**

**బెల్లంపల్లి, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని అగర్వాల్ భవనంలో ఏర్పాటు చేసిన బెల్లంపల్లి పట్టణ సమావేశంలో బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల ఫలితాలపై నియోజవర్గ స్థాయి సమీక్ష సమావేశం నువహించడం జరిగింది. అనంతరం ఇటీవల పార్లమెంట్ ఎన్నికల్లో బూత్ స్థాయిలో బీజేపీ పార్టీ కి మెజారిటీ వచ్చిన బూత్ అధ్యక్షులను రఘునాథ్ సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బెల్లంపల్లి అసెంబ్లీలో గత అసెంబ్లీ ఎన్నికల్లో కంటే భారీగా ఓట్లు పెరగడం సంతోషకరం అని అన్నారు. బెల్లంపల్లి



ఎమ్మెల్యే గడ్డం వినోద్ గెలిచి 200 రోజుల దాటిన గత అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందారని అన్నారు. నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని త్రాగు నీరు, రోడ్ల మరియు డ్రైనేజీల సమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్యే విఫలం అయ్యారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో పేదలకు స్వంత ఇండ్లు, మహిళలకు 2500 రూపాయలు, పెన్షన్లు 4000 రూపాయలు మరియు 15 వేల రూపాయల రైతు భరోసా వంటి హామీలు 100 రోజుల్లో అందిస్తామని చెప్పి అధికార లోకి వచ్చి 200 రోజుల దాటిన ఇప్పటి వరకు హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని అన్నారు. బీజేపీ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాల స్ఫూర్తితో స్థానిక సంస్థల ఎన్నికల్లో బెల్లంపల్లి మున్సిపాలిటీని అత్యధిక స్థానాల్లో గెలిచి మున్సిపాలిటీని కైవసం చేసుకుంటామని తెలిపారు. అదే విధంగా నియోజవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటుతమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజనీష్ జైన్, పట్టి వెంకట కృష్ణ, దుర్గం అశోక్, రాచర్ల సంతోష్, చిలుముల శ్రీకృష్ణ దేవరాయలు, దార కల్యాణి, బుడిమే విజయ్, సూరం సంపత్ మరియు భూత అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మండలంలో విద్యాసంస్థల బంద్ విజయవతం

**బోథ్, జూన్ 26,సూర్యమేజర్ న్యూస్**

ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆకాష్ మట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. గత ప్రభుత్వాలలో ఎలాంటి సమస్య లు అయితే ఉన్నాయో అవే సమస్యలు ఇంకా ఉన్నాయన్నారు. పేద, మధ్యతరగతి గ్రామీణ విద్యార్థులు అనేక మంది ప్రభుత్వ పాఠశాలలో ఉన్నరని, పరిస్థితులకు భయపడి వారి తల్లి దండ్రులు వారి పిల్లలను ప్రైవేట్ స్కూల్లో చది వించడానికి మొగ్గు చూపుతున్నారన్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో పేద మధ్యతరగతి కుటుంబాలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు. వెంటనే విద్యాశాఖ మంత్రి నియామకం చేసి, గత ప్రభుత్వాల తప్పిదాలను ఈ ప్రభుత్వం చేయకుండా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సుకుమార్,కార్తీక్,సాయికుమార్, తధితరులు పాల్గొన్నారు.




మాదక ద్రవ్యాల

## నిర్మూలనే ప్రధాన లక్ష్యం

**❖ గంజాయి, డ్రగ్స్ నిర్మూలన మన అందరి బాధ్యత**

**❖ డ్రగ్స్‌ని తరిమికొట్టేందుకు అందరం చేతులు కలుపుదాం ❖పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్**

**మంచిర్యాల ప్రతినిధి,జూన్26,సూర్య మేజర్ న్యూస్**










మాదక ద్రవ్యాల నిర్మూలనే ప్రధాన లక్ష్యమని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు.యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు అలవాటు పడకుండా అవగాహన పెంపొందించే దిశగా అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గోదావరిఖని పట్టణంలోని మున్సిపల్ టి జంక్షన్ నుండి గాంధి చౌరస్తా వరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలి ప్రారంబించి ప్రజలు ,విద్యార్థిని విద్యార్థులతో కలిసి పట్టణ ప్రధాన రహదారి వెంబడి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ యువత తమ శక్తియుక్తులను డ్రగ్స్ మాయలో పడి వృథా చేసుకోకూడదని, ఒక్కసారి డ్రగ్స్ వాడినా అది వ్యసనంగా మారే ప్రమాదం ఉందన్నారు.సినిమాల్లో మాదకద్రవ్యాల వినియోగం అనేది యువత మనస్సులపై ప్రభావం చూపుతుంది. గంజాయి, డ్రగ్స్ వినియోగం ఒక సోషల్ స్టేటస్, ఫ్యాషన్‌గా బావిస్తున్నారని, ప్రస్తుతం యువత. విద్యార్థులు, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని,అందమైన జీవితాన్ని గడపాలని అన్నారు. యువత, విద్యార్థులు డ్రగ్స్ వంటి మత్తు పదార్ధాలకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు.డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. స్నేహితులు,దగ్గరివారు ఎవరైనా మత్తుపదార్ధాలకు అలవాటు పడితె వెంటనే దూరంగా ఉండేలా కృషి చేయడం మన బాధ్యత అన్నారు. గంజాయి సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరగే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్య్రమంలో పోలీసులు,ఎన్‌సిసి క్యాడెట్లు ,యువతి,యువకులు తదితరులు పాల్గొన్నారు



ప్రయాణీకుల సౌకర్యార్థం

## అదనపు సర్వీసుకై ఆర్టీసీకి వినతి

**- ప్రయాణికుల ఇబ్బందిని తీర్చాలి**

**నిర్మల్,జూన్26,సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ నుండి మంచిర్యాలకు మరో బస్సు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. నిర్మల్ నుండి మంచిర్యాలకు వెళ్లేందుకు ఖానాపూర్ బస్టాండ్‌లో చివరి బస్సు ప్రతిరోజు సాయంత్రం 5.30కు ఉంటుంది. దీంతో ఆ బస్సు ప్రయాణికులతో రద్దీగా ఉంటుంది. అనంతరం మంచిర్యాల మార్గంలో వెళ్లేందుకు మరో బస్సు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోయారు. ఆ మార్గంలో రాత్రి 7 గంటలకు మరో బస్సు నడపాలని వారు కోరారు.

### మాదకద్రవ్యాలు విక్రయించిన,రవాణా చేసిన వినియోగించిన కఠిన చర్యలు: జైనూర్ సీఐ అంజయ్య

**జైనూర్ ,జూన్26 ,సూర్య మేజర్ న్యూస్**

అంతర్జాతీయ మారకద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా జైనూర్ పోలీస్ వారి ఆధ్వర్యంలో జైనూర్ ప్రభుత్వ జూనియర్



కళాశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సును నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖతో పాటు రెవెన్యూ , ఐసీడీఎస్ అధికారులు మరియు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఐ అంజయ్య మరియు ఎస్ఐ సందీప్ కుమార్ మాట్లాడుతూ మారకద్రవ్యాలకు అలవాటు పడటం వలన శారీరకంగా , మానసికంగా , సామాజికంగా నష్టం జరుగుతుంది కావున యువత మత్తు పదార్థాలకు బానిసలై వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దునారు. యువత, విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని. మత్తుపదార్థాలు విక్రయించే, చలామణి అయ్యే ప్రాంతాల సమాచారం తెలిసినప్పుడు పోలీసులకు తెలియజేయాలని తెలిపారు. మత్తు పదార్థాలు వివిధ రూపంలో కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు చేరుతున్నాయన్నారు. ఏలాంటి మారకద్రవ్యాలను విక్రయించిన, రవాణా చేసిన మరియు వినియోగించిన నేరమేనని తెలిపారు. అనంతరం కళాశాల విద్యార్థుల, అధ్యాపకులతో కలసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జైనూర్ డిప్యూటీ తహసీల్దార్ బీర్షా, ఐసీడీఎస్ సీడీపీఓ ఇందిర , కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ పాల్గొన్నారు.

## పండరీ పూర్ బయలుదేరిన భక్తులు

**గుడిహత్నూర్,జూన్26 ,సూర్య మేజర్ న్యూస్**

ఆకడి ఏకాదశి పురస్కరించుకొని మహారాష్ట్ర లోని పండరీపురం పుణ్యక్షేత్రానికి బుధవారం గుడిహత్నూర్ నుండి భక్తులు వాహనంలో బయలుదేరారు అంతకుముందు స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు దిండి...దిండి యాత్రలో వామన్ గిత్తే బాలాజీ పటేల్ సంబాజీ చాటే, మాధవ్ కేంద్రే ,అంకతి రవీందర్, జయవంత్ బక్వాడ్ తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
# జాతీయ అవార్డు అందుకున్న బన్న లక్ష్మన్ దాస్

**బెల్లంపల్లి, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల జిల్లా కాసిపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రేస్



పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త, స్వేరోస్ రాష్ట్ర నాయకులు, సింగరేణి ఉద్యోగి బన్న లక్ష్మన్ దాస్ మంగళవారం రాత్రి హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ వారిచే అంబేద్కర్ జాతీయ అవార్డు ను బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా తీసుకోవడం జరిగిందని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు పొందిన సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ బన్న లక్ష్మన్ దాస్ పని చేసిన ప్రతి పనిలో ఫలితం తీసుకురావడంలో నేర్పరి అని, ఏ సంస్థలో పని చేసిన ప్రజలకు దగ్గరగా ఉండి కష్టపడి చేయగలరని, అంబేద్కర్ నేషనల్ అవార్డు తెలంగాణ నుండి తీసుకోవడం ఆనందించదగినదని అన్నారు. 2002లో స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి మారుమూల ప్రాంతాల్లో విద్యా వ్యాప్తి,వైద్య ఆరోగ్య, పర్యావరణ అంశాలపై కృషి చేయడం గొప్పదని వారు అన్నారు. అనంతరం బన్న లక్ష్మణ్ దాస్ మాట్లాడుతూ స్వేరోస్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, సిఓఇ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు, సర్పంచ్ తిరుపతి తో కలసి "ఈచ్ వన్ టీచ్ టెన్" కార్యక్రమం మంచి ఫలితాలను అందించింది అలాగే మంచిర్యాల ఎన్టీఆర్ నగర్ లో విద్యార్థులు, పేరెంట్స్, ప్రిన్సిపాల్ రమణ కుమార్, జన్నారం ఇందన్ పల్లిలో జాడి మురళితో కలసి జిల్లా కలెక్టర్ గా పని చేసిన అప్పటి ఆర్ వి కర్ణన్, డీఈవో రమాకాంత్ రావ్, వయోజన విద్యా సంచాలకులు పూరుషోత్తం నాయక్ సలహాలతో 100 శాతం అక్షరాస్యతను సాధించడం జరిగిందని, స్వేరో హరితహారం లక్షటి పేటలో డిప్యూటీ ఎఫ్ఆర్ఓ అబ్దుల్ అజార్ తో కలసి మొక్కలను పెంచడం, చెట్లు ఉపయోగం కోసం అవగాహన కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ,సామాజిక అంశాలపై మొదటి నుండి పని చేయడం వల్లనే అవార్డు వచ్చిందని అవార్డు గ్రహిత బన్న లక్ష్మన్ దాస్ అన్నారు.

## మాదక ద్రవ్యాలకు అలవాటుపడి
# విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

**ఇంద్రవెల్లి, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్:**
మాదక ద్రవ్యాలకు యువత అలవాటుపడి విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సీఐ మొగిలి అన్నారు. బుధవారం మండలంలోని తోయగూడ గ్రామంలో మాదకద్రవ్యాల నిర్మాలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు అలవాటు పడి యువత చెడు మార్గాల వైపు అడుగులు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల ప్రవర్తన, పెంపకంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. సమాజంలో ప్రమాదకరమైన మాదక ద్రవ్యాల నిర్మలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని, గ్రామాల్లో గంజాయి రవాణా, మాదకద్రవ్యాల నిర్మలనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్సై డి సునీల్, పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.




## గిరిజన ఉపాధ్యాయులకు
# బదిలీలు, ప్రమోషన్‌లు చేపట్టాలి

**ఇంద్రవెల్లి, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్:**




సంవత్సరాల తరబడి బదిలీలు ప్రమోషన్ లు లేక అనేక రకాల ఇబ్బందులు పడుతున్న గిరిజన ఉపాధ్యాయులకు బదిలీలు ప్రమోషన్ లు చేపట్టాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆత్రం భుజంగరావు కోరారు. బుధవారం ఆయన ప్రింట్ మీడియాతో మాట్లాడారు గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న పి జిహెచ్ఎంల జోనల్ స్థాయిని సవరించి పీపీ సర్వీస్ రూల్స్ ఫైల్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మంత్రి సితక్క తీసుకెళ్లి ఆమోదింపచేసి జీవో నెంబర్ 16 ను విడుదల చేసినందుకు ముఖ్యమంత్రికి, సహకరించిన మంత్రి సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భాష పండితులు, పిఈటిల పోస్టులను ఉన్నతికరించి, పదోన్నతులు కల్పిస్తూ ఫైల్ అధికారికంగా సీఎం రెడ్డి ఆమోదం తెలుపుటకు గిరిజన నాయకురాలు మంత్రి సీతక్క కృషి చేయాలని ఆదివాసి గిరిజన ఉపాధ్యాయుల తరపున టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ ప్రకటన ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు మర్సుకోల జ్ఞానేశ్వర్, కనక వెంకటేష్, రాథోడ్ వికాస్, ఆడే రాజేశ్వర్, సిఆర్ టి జిల్లా ప్రతినిధి చందు, దుర్వ జంగు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో
# అంతర్జాతీయ మారకద్రవ్యాల
## వ్యతిరేక దినోత్సవం

**- హాజరైన ఎక్సైజ్ సీఐ జె.ఇంద్రప్రసాద్ మరియు సిబ్బంది**

**బెల్లంపల్లి, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్:**
జీవితాలను చిన్నాభిన్నం చేసే మాదకద్రవ్యాలకు మత్తు పదార్థాలకు విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు దూరంగా ఉండాలని బెల్లంపల్లి ఎక్సైజ్ సీఐ ఇంద్ర ప్రసాద్ కోరారు. బుధవారం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎస్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కోఆర్డినేటర్లు డాక్టర్ కాంపల్లి శంకర్, ఎంఏ రేష్మల సమన్వయంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని నినాదాలు చేస్తూ మెయిన్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. డిగ్రీ ఉన్నత విద్యను అభ్యసిస్తున్న యువతీ యువకులు ఎలాంటి వ్యసనాలకు బానిస కాకుండా ఉంటే అందమైన భవిష్యత్తు సొంతమవుతుందని ఎక్సైజ్ సిఐ ఇంద్రప్రసాద్ పేర్కొన్నారు. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందిస్తున్న డిగ్రీ ఉన్నత విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటూ సన్మార్గంలో ప్రయాణించాలని ప్రిన్సిపల్ డాక్టర్ టి ఎస్ ప్రవీణ్ కుమార్ ఆకాంక్షించారు. ప్రతి వ్యక్తి ఉన్నత భవిష్యత్తుకు విద్యార్థి జీవితం పునాదిరాయిలా నిలుస్తుందని తెలిపారు.




# ఏబీవీపీ పాఠశాలల బంద్ విజయవంతం

**- వెంటనే ప్రభుత్వ స్పందించి చర్యలు తీసుకోవాలి.**
**- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దీపక్ కుమార్**



**బెల్లంపల్లి, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్:**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయడం జరిగింది. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దీపక్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. గత ప్రభుత్వాలలో ఎలాంటి సమస్యలు అయితే ఉన్నాయో అవే సమస్యలు ఇంకా ఉన్నాయన్నారు. పేద,మధ్యతరగతి గ్రామీణ విద్యార్థులు అనేక మంది ప్రభుత్వ పాఠశాలలో ఉన్నరని, పరిస్థితులకు భయపడి వారి తల్లి దండ్రులు వారి పిల్లలను ప్రైవేట్ స్కూల్లో చది వించడానికి మొగ్గు చూపుతున్నారన్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయన ఆందోళన వ్య క్తం చేశారు. దీంతో పేద మధ్యతరగతి కుటుంబాలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు. వెంటనే విద్యాశాఖ మంత్రి నియామకం చేసి, గత ప్రభుత్వాల తప్పిదాలను ఈ ప్రభుత్వం చేయకుండా ఉండాలని ఆయన సూచించారు. కావున ఈ రోజు బంద్‌కు పిలుపునివ్వడం జరిగింది.మంచిర్యాల జిల్లాలోని పాఠశాల యాజమాన్యాలు సహకరించినందుకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రైవేటు పాఠశాల దోపిడిని
# అరికట్టాలి టిజివిపి డిమాండ్

**అదిలాబాద్ టౌన్,జూన్26,సూర్య మేజర్ న్యూస్**
అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు పాఠశాలలో అవినీతి రాజ్యమేలుతుందని,నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తు, యూనిఫార్మ్ బుక్స్ బోట్లు టైలు పాఠశాలలోనే దుకాణాలు తెరిచి బహిరంగంగానే అమ్ముతున్నారని,వేలాది రూపాయలు తల్లిదండ్రుల నుండి పిండి వసూలు చేస్తున్నారని, ఈ తతంగమంతా తెలిసినప్పటికీ కూడా ఉన్నత విద్యాధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రైవేటు పాఠశాలలకు తోక పేర్లు మెమోరియల్ .టెక్నో .కాన్సెప్ట్ ఈ టెక్నో .పబ్లిక్ .మోడల్. గ్లోబల్. యూనివర్సల్. లాంటి పేర్లు నిషేధం ఉన్నప్పటికీ,బహిరంగంగానే అనేక పాఠశాలలో నడుస్తున్నాయి.మెజారిటీ పాఠశాలలో ప్రభుత్వనిబంధనల మేరకు నడవడం లేదని, ఫీజులు మాత్రం వేలాదిగా వసూలు చేస్తున్నారు .వెంటనే ఉన్నత విద్యాధికారులు స్పందించి అన్ని ప్రైవేటు పాఠశాలలను తనిఖీ చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని టీజీవిపి తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పట్టణ , బోథ్ నియోజకవర్గ కన్వీనర్ గొర్ల నరేందర్ కో కన్వీనర్ సతీష్ ,సాయి గణేష్ , పవర్ అఖిల్ జాదవ్ ,కళ్యాణ్. చౌహాన్ ,విశాల్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య



### మాదకద్రవ్య రహిత

# జిల్లాగా తీర్చిదిద్దుదాం

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

విద్యా సంస్థలలో విద్యార్థులకు మాదకద్రవ్యాలు, గంజాయి ఇతరత్రా మత్తుపదార్థాలు వినియోగించడం వల్ల కలిగే నష్టాలను అర్థమయ్యేలా అవగాహన కల్పించాలని, అసాధారణ ప్రవర్తన కలిగిన విద్యార్థులను గుర్తించి కౌన్సిలింగ్ ద్వారా మార్పు



తీసుకురావాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని నిర్మూలించడానికి వసతిగృహాలు, కళాశాలలు, పాఠశాలల విద్యార్థులను డ్రగ్స్కు (మద్యం, గంజాయి, సిగరెట్లు ఇతరత్రా) ప్రభావితం చేసే ప్రక్రియను గుర్తించి సమచారాన్ని సేకరించి అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. డ్రగ్స్ సంబంధిత




విషయాలపై చికిత్స కోసం వచ్చిన వ్యక్తులను గుర్తించి, ఆ వ్యక్తి నుండి పూర్తి సమాచారాన్ని పొంది తగు చర్యలు తీసుకోవాలని, పునరావాస కేంద్రాలను నిర్వహించాలని తెలిపారు. చట్ట



విరుద్ధంగా మద్యం, గంజాయి, సిగరెట్లను విక్రయించే లైసెన్స్ లేని దుకాణాలను సీజ్ చేయాలని తెలిపారు. మాదక ద్రవ్యాల నియంత్రణలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేయాలని, జిల్లాలో గంజాయి సాగు జరుగకుండా మండల స్థాయి అధికారుల సమన్వయంతో పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ఉల్లంఘనకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎక్కడైనా మత్తు పదార్థాల నిల్వ ఉన్నట్లు తెలిస్తే వెంటనే హెల్ప్ టోల్ ఫ్రీ నం.14446, 8712671111 నంబర్లలో సమాచారం అందించి తగ్గుముఖం పట్టేలా సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఐ యామ్ యాంటీ డ్రగ్ సోల్జర్ సెల్ఫీ పాయింట్లో స్వయంగా ఫొటో దిగారు. ఈ సెల్ఫీ పాయింట్లో ఫొటో దిగి వాట్సాప్ డి.పి.,సోషల్ మీడియాలో పోస్టుల ద్వారా మాదకద్రవ్యాలు నిరోధించడంలో ప్రజలను చైతన్యవంతం చేయాలని తెలిపారు.అనంతరం కార్యక్రమ సంబంధిత గోడప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించి అందరిచే మాదకద్రవ్య నిరోధక ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, కళాశాలలు, పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### గ్రామ చెరువులో

# అక్రమ పట్టాలను రద్దు చేయాలి

**కడెం,జూన్ 26, సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా కడెం మండలంలోని ధర్మాజీపేట్ గ్రామ ఊరి చెరువులో అక్రమ పట్టాలను రద్దు చేయాలని ధర్మాజీపేట్ గ్రామ రైతులు, గ్రామస్తులు చెరువు వద్ద బుధవారం నిరసన వ్యక్తం చేశారు. సంబంధిత వ్యక్తులు తమకు పట్టాలు ఉన్నాయని చెరువులో మొరమ్ మట్టి పోస్తుండగా గ్రామ రైతులు అడ్డుకొని తమ గ్రామ చెరువు 130.5 ఎకరాల హద్దులు ట్రెంచ్ పూర్తి అయిన తర్వాత మీరు మీ పట్టా భూమి ఉంటే మట్టి పోసుకోర్రి తప్ప చెరువులో పోస్తే



ఊరుకునేదే లేదని గ్రామస్తులు సంబంధిత వ్యక్తికి చెప్పి ఆందోళన వ్యక్తం చేయడంతో సంబంధిత పట్ట వ్యక్తులు అక్కడినుండి వెళ్లిపోయారు. ధర్మాజీపేట్ ఊర చెరువు ఇష్టానుసారంగా కబ్జాలు చేస్తున్నారని గ్రామ ఊర చెరువు 130 ఎకరాల కొలతల తీసి హద్దులు ఏర్పాటు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.



లేనియెడల రైతులు రోడ్డుమీదికి వచ్చే పరిస్థితులు తేవద్దని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

సికిల్ సెల్ ఎనీమియాపై అప్రమత్తంగా ఉండాలి

### మండలంలో

# ఏబీవీపీ బంద్ పిలుపు విజయవంతం

**ముధోల్, జూన్26 ,సూర్య మేజర్ న్యూస్**

విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలపై ఏబీవీపీ ఇచ్చిన విద్యాసంస్థల బంద్ విజయవంతం అయింది. బంద్ పిలుపు నేపథ్యంలో ముధోల్ మండల కేంద్రంలో బుధవారం విద్యా సంస్థలు ముందుగానే సెలవు ప్రకటించాయి. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నిర్మల్ జిల్లా హాస్టల్ విభాగం కన్వీనర్ భాస్కరోల్లా సాయినాథ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమై రెండు వారాలు పూర్తయినా ఇప్పటివరకు విద్యార్థులకు, దుస్తులు రాలేదని ఆరోపించారు. మధ్యాహ్న భోజనం లో జరుగుతున్న అవకతవకలపైన విచారణ జరిపి నాణ్యత లేని ఆహారాన్ని అందిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాలు, నోటు పుస్తకాలు, అక్రమంగా అధిక ధరలకు విక్రయిస్తున్నా అధికార యంత్రాంగం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ప్రైవేట్ విద్యాసంస్థలు లక్షల్లో ఫీజులు దండుకుంటున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ గుర్తింపు, నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు నితిన్, వెంకటేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



### పునరావాస గృహాలను

# సందర్శించిన అత్రం సుగుణ

**కడం,జూన్ 26, సూర్య మేజర్ న్యూస్ :**

కవ్వాల్ అభయారణ్యం పరిధిలోని కడం మండలం మైసంపేట ,గండి రాంపూర్ గ్రామాల నిర్వాసితులకు అన్ని సౌకర్యాలు కల్పించి ,వారిని ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణక్క అన్నారు.బుదవారం కడం మండలంలోని కొత్త మద్దిపడుగ గ్రామంలో నిర్వాసితుల కోసం ప్రభుత్వం నిర్మించి పంపిణీ చేసిన గృహాలను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు.పలువురు కుటుంబాలతో



మాట్లాడి ప్రభుత్వం కల్పిస్తున్న ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు.అనంతరం నిర్వాసితులకు అందించిన వ్యవసాయ భూములను పరిశీలించారు. వ్యవసాయ భూములు చదును చేయటంలో ఆలస్యం అవుతుండడంతో విషయాన్ని ఫోన్ ద్వారా నిర్మల్ జిల్లా అటవీ అధికారి దృష్టికి తీసుకు వెళ్లి నిర్వాసితుల



సమస్యల పరిష్కారానికి త్వరిత గతిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.నిర్వాసితులకు ఇచ్చిన వ్యవసాయ భూములు ప్రస్తుతానికి సాగుకు అనుకూలంగా లేక పోవటంతో వారి కుటుంబ పోషణకు తక్షణ సహాయం అందేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఇంచార్జీ మంత్రి సీతక్క దృష్టికి తీసుకు వెళతానని అన్నారు.రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతుందని బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని,ఇక్కడి నిర్వాసితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తుమ్మల మల్లేష్,మాజీ జడ్పిటిసి తక్కల సత్యనారాయణ,కొత్త మద్ది పడుగ మాజీ సర్పంచ్ ఇందూర్,కన్నాపూరు మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి,లింగా పూర్ సర్పంచ్ ఆకుల లచ్చన్న,నాయకులు ముస్కూ రాజు, వెంకటి,రాజేశ్వర్ రెడ్డి,భూషణ్, జడ రాజేశ్వర్,కన్నె శ్రీనివాస్,పాకనాటి రాజేష్ ,చాంద్ పాషా, ఇశ్రు పటేల్, బుట్టాపూర్ రాజేశ్వర్,మల్లేష్, కోల శ్రీనివాస్ , బోదాసు రాజన్న , ఏం.లక్ష్మన్ దుర్గం రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో నిర్మాణంలో ఉన్న పనులు త్వర్తగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని - ఎంపీడీవో మల్లేష్

**తిర్యానీ,జూన్26, మేజర్ న్యూస్:**

తిర్యాణి మండలంలో నిర్మాణంలో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో వేముల మల్లేష్ పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బందితో కలిపి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కొనసాగుతున్న నర్సరీ సానిటేషన్ జిపిఎస్ అటెండెన్స్ తదితర అంశాలపై సమావేశంని నిర్వహించారు. పనులేవి కూడా పెండింగ్ లో ఉండకుండా,పూర్తి చేసే విధంగా కలిసికట్టుగా పనిచేయాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సుధాకర్ రెడ్డి, ఈజిఎస్ ఏపీవో షకీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.



కల్తీ తెల్లకల్లును ఎక్సైజ్ శాఖ అధికారులు

# ఎందుకు నిర్మూలించడం లేదు?

**- మండల జెనరల్ బాడీ సమావేశంలో ఎక్సైజ్ ఎస్.ఐను నిలదీసిన జెడ్పీ వైస్ చైర్మన్.- తనకు తెలియదంటూ నీళ్లు నమిలిన ఎక్సైజ్ ఎస్.ఐ వెంకటేష్.**

**బెల్లంపల్లి, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలో ఎక్సైజ్ శాఖ అనుమతితో నడుస్తున్న తెల్లకళు ్ళ కొట్లలో విక్రయిస్తున్న తెల్ల కల్లును కల్తీ చేసి అమ్ము తున్నారు. దీన్ని ఎందుకు నిర్మూలించడం లేదు అని బుదవారం రోజున బెల్లంపల్లి మండల ప్రజాపరిషత్ హాలులో జరిగిన మండల జెనరల్ బాడీ సమావేశంలో జెడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్య నారాయణ ఎక్సైజ్ ఎస్.ఐ వెంకటేష్ ను నిలదీశారు. మండల ఎం పీ పీ గోమాస శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వ సభ్యసమావేశం కు ముఖ్యాతిదిగా హాజరై సత్యనారాయణ మాట్లాడారు. బెల్లంపల్లి పట్టణంలో ప్రధాన రోడ్డు ప్రక్కనే విచ్చలవిడిగా కల్లు అమ్మకాలు ఏమిటి? తెల్ల కల్లు తాగడంతో అనేక మంది మత్తుతో తూలుతున్నారు. కల్లు త్రాగిన చోటే పడి పోయి రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. ఇందుకు కారణం ఎవరు? ఎక్సైజ్ శాఖ ఏం చేస్తుంది అంటూ బెల్లంపల్లి ఎక్సైజ్ ఎస్.ఐ వెంకటేష్ ను జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ నిలదీశారు.బెల్లంపల్లి పట్టణంలో ఎక్సైజ్ శాఖ అనుమతితో పట్టణ గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న తెల్ల కళ్ళు దుకాణాల్లో విచ్చల విడిగా కల్తీ తెల్లకళ్ళు విక్రయిస్తున్నారని సత్యనారాయణ సభలో ప్రస్తావించారు. కొంత కళ్ళు తెచ్చి ఎక్కువ శాతం ఆ కల్లులో డై ఫాం,క్లోరో ఫాం కలిపి కృత్తిమ కళ్ళు తయారు చేసి కల్లు విక్రయాలు చాలా కాలంగా చేస్తున్నా ఎక్సైజ్ శాఖ ఎందుకు పట్టించుకోవడం లేదు? అంతే కాదు కల్లుకు బానిసైన కుటుంబాలకు దూర మౌతున్నారు. బెల్లంపల్లిలో ఏమిటీ ఈ పరిస్థితి ఎందుకు మీరు శాంపిల్లు సేకరించడం లేదు వర్జినల్ కళ్ళు తెచ్చి శాంపిల్లు తీస్తున్నారు. ఎస్టీ అంటూ జెడ్పీ వైస్ చైర్మన్ ఎక్సైజ్ ఎస్సై ని ప్రశ్నించారు. ఎక్సైజ్ శాఖ ఎందుకు పట్టించుకోవడంలేదని దీని మూలాన అనేకమంది ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని వైస్ చైర్మన్ పేర్కొన్నారు. బెల్లంపల్లి పట్టణంలో ఐ టీ డీ ఏ నర్సరీ రోడ్డు ప్రధాన రహదారి ప్రక్కన తాళ్ళ గురిజాల పీహెచ్ సీ సమీపంలో కళ్ళు, మరికొన్ని చోట్ల కళ్ళు విక్రయాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఆ కల్తీ కళ్ళను సేవించిన వారు మత్తుతో తూలుతూ రోడ్డు పైనే పడుకొని తూలుతూ రోడ్డు ప్రమాదాల బారిన పడడం, అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారు. మీకు ఇది పట్టదా ఎస్టీ ఇది అంటూ సత్యనారాయణ ఎక్సైజ్ శాఖ తీరు పై సభలో మండి పడ్డారు. ఈ విషయంపై ఎస్సై వెంకటేష్ ను వైస్ చైర్మన్ ప్రశ్నించగా ఆయన నీళ్లు నమ్మినారు తనకేమీ తెలియదని తాను కొత్తగా వచ్చానని కల్తీ కల్లు పై తనిఖీలు నిర్వహించి కల్తీకల్లు విక్రయాన్ని అడ్డుకుంటామని అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని సభలో ఎక్సైజ్ ఎస్సై వెంకటేష్ పేర్కొన్నారు.అంతే కాకుండా మండలంలోని లంబడి తండ గ్రామపంచాయతీ నుంచి మిషన్ భగీరథ పథకం నీళ్ల ప్రజలకు తాగునీరు సరఫరా చేయాల్సిన అధికారులు మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నుంచి నేరుగా గ్రామంలోని పలువురు పొలాలకు తాగునీరు సరఫరా చేస్తున్నారని సభలో జెడ్పి వైస్ చైర్మన్ ప్రస్తావించారు. మండలంలో చాలాచోట్ల మిషన్ భగీరథ నీరు వృధాగా పోతుందని తెలిపారు. సమావేశానికి హాజరైన మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ లు తమకు ఈ విషయంపై ఎలాంటి సమాచారం లేదని పేర్కొనడంతో సమావేశానికి హాజరైన సభ్యులు అధికారులు విస్తు పోయారు. సమావేశంలో ఎం పీ డీ వోఆర్ మహేందర్, వైస్ ఎంపీపీ వెంబడి రాణి, టీ సీ సభ్యులు పొట్లపల్లి సుభాష్ రావు, సుంచుమల్లమ్మ,పాయ వేణి అంకు, కలాలి శకుంతల,మండల కోఆప్షన్ సభ్యుడు ఎం డీ చాంద్ పాషా మండల వివిధ శాఖల అధికారులు సుద్దాల ప్రేమ్ కుమార్,జ్యోతి, ఎస్తేర్ దేవిడ్, ఇవేంజల్ ,సుప్రజ, ఏ ఈ రాం మనోహర్,ఎం ఈ వో మహేశ్వర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొని ఎంపీటీసీ సభ్యులను ఎంపీపీని వైస్ ఎంపీపీ లను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.



కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్

## ఆర్గనైజేషన్ సభ్యుడుగా జువ్వాక నర్సింలు

**తలమడుగు, జూన్26 , సూర్య మేజర్ న్యూస్**



ప్రజా శ్రేయస్సు కోసం ప్రజల హక్కుల కోసం (ఆస్రా) అడ్వకేట్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్నెస్ చీఫ్ హబీబ్ సుల్తాన్ అలీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నడుస్తున్న కన్స్యూమర్ రైట్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ ఆదిలాబాద్ జిల్లా సభ్యుడిగా తలమడుగు మండల వాసి రుయ్యాడి గ్రామానికి చెందిన సామాజిక సేవలు జువ్వాక నర్సింలు నియమించడంతో ఆ నియమాపత్రాన్ని ఆర్గనైజేషన్ వ్యవస్థాపనకు అందజేయడం జరిగింది. ఈ ఆర్గనైజేషన్ పూర్తిగా చట్టబద్ధమైనదని మినిస్ట్రీ ఆఫ్ కన్స్యూమర్ అఫైర్స్ సూచన సలహాలచే నడిచే ఆర్గనైజేషన్ అని అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు యండి. ఆసిన్ పేర్కొన్నారు.

యువత మత్తు పదార్థాలకు

# దూరంగ ఉండాలి

**- మత్తు పదార్థాలు వాడితే భవిష్యత్తుకు నాశనం**

**- బోథ్ సీఐ రమేష్**

**బోథ్, జూన్ 26,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలో బుధవారం పోలీసుల ఆధ్వర్యం మాదకద్రవ్యాల వినియోగంపై ప్రజల్లో చైతన్యంకల్పించేందుకుగాను ర్యాలీ నిర్వహించారు.మత్తు పదార్థాలకు బానిసలుగా మారి యువత తమ జీవితాలను నాశనం చేసుకోకూడదాని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని బోథ్ సిఐ రమేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిఐ రమేష్ మాట్లాడుతూ ఉన్నత చదువుల కోసం పట్టణాలకు వెళ్లిన యువకులు అనేకమంది మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారు అని అన్నారు. గంజాయి సాగు చేసేవారికి శిక్ష తప్పక ఉంటుంది. ఎవరైనా తమ పంటచేను లో గంజాయిని సాగు చేసినట్లయితే కేసుల్లో ఇరుక్కుని కోర్టులో చోటు తిరగాల్సి వస్తుందని అంతేగాక, ప్రభుత్వ పరంగా అందే వివిధ రకాల పథకాలు అందకుండా పోతాయి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో యువకులు గంజాయికి అలవాటు పడి బానిసలుగా మారుతున్నారన్నారు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు గంజాయి వినియోగించే వారి పైన దృష్టి సారించి తమ సమాచారం ఇస్తే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు, మత్తు పదార్థాల వినియోగం వల్ల అనారోగ్యం పాలు కావడంతో పాటు వారి కుటుంబాలలో చిచ్చురేగుతుందని, మత్తు పదార్థాల కు బానిసలుగా మారిన వారు కుటుంబానికి దూరం కావడంతో పాటు ఆర్థికంగా శారీరకంగా నష్టపోతారన్నారు అని తెలిపారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా చేసేవారు తమ పద్ధతి మార్చుకోవాలని లేకుంటే కేసులు ఇరుక్కుంటారన్నారు, మత్తు పదార్థాల వినియోగం సమాజానికి చెడ్డ పేరు తెస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎస్సై రాము మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి సహకార సంఘం డైరెక్టర్ జి.రాజు యాదవ్ వీడిసి చైర్మన్ జి గంగాధర్ సామాజిక సేవకులు మాసం అనిల్ ఎంపీడీవో రమేష్ ఉపాధి హామీ ఏపీవో జగదే రావు డిప్యూటీ రేంజ్ అధికారి సుందర్ పోలీసు సిబ్బంది రంగారావు శ్రీనివాస్ సుధాకర్ విట్టల్ రామచందర్ గంగారెడ్డి వైద్య సిబ్బంది పలు పాఠశాల విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.



## సికిల్ సెల్ ఎనీమియాపై అప్రమత్తంగా ఉండాలి

**- మెడికల్ ఆఫీసర్ డా. ఆకాష్**





**ముధోల్, జూన్26 , సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులు సికిల్ సెల్ ఎననీమియా వ్యాధి పట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని మెడికల్ ఆఫీసర్ డా. ఆకాష్ గడ్వాలే అన్నారు. బుధవారం ముధోల్ మండల కేంద్రములోని ఆశ్రమ పాఠశాలలో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పరీక్షించి రక్త నమూనా పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ వ్యాధి రక్తహీనత, జన్యులోపం వల్ల తలెత్తే సమస్య అని, ఈ వ్యాధి వారసత్వంగా సంక్రమిస్తున్నట్లు చెప్పారు. కొన్ని సార్లు తల్లి లేదా తండ్రికి ఉంటే పిల్లలకు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సకాలంలో గుర్తించి సరైన వైద్యం అందించకపోవడం వల్ల రక్త కణాలు తగ్గటం, తీవ్రమైన కీళ్ల నొప్పులు, మూత్ర పిండాలు, కాలేయం వంటి అవయవాలు దెబ్బతినే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ వ్యాధికి గురైనప్పుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తలనొప్పి, కళ్ళు పసుపు రంగులోకి మారడం, అలసట వంటి లక్షణాలు ఉంటాయని చెప్పారు. విధిగా పరీక్షలు చేయించుకుని వ్యాధిని గుర్తించాలని, శరీరంలో తగినంత నీటి శాతాన్ని పాటించాలని, తరచుగా నీరు తాగాలని, యాపిల్, దానిమ్మ, అరటి పండ్లు, ఐరన్ రిచ్ ఫుడ్ తీసుకోవాలని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇఓ వేణుగోపాల్ రావు, పాఠశాల ప్రిన్సిపాల్ సూర్యదాస్, పిహెచ్ఎన్ శోభారాణి, ఎంపిహెచ్ఎస్ లు పోచమ్మ, దత్తురాం, ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎం విజయ, భీం బాయి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంటర్ప్రైజెస్ గ్రోత్ మహిళలకు మార్కెటింగ్ మోటివేషనల్ తరగతులు

**ముధోల్, జూన్26 ,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండలం ముద్గల్ గ్రామ పంచాయతీలో ఎంటర్ప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఈడీఐఐ) ఆధ్వర్యంలో ఎంటర్ప్రైజ్ గ్రోత్ ప్రోగ్రామ్ (ఈజీపీ) సోయా బీన్ విలువ జోడింపు ప్రక్రియను భాగంగా సోయాబీన్తో వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేసి మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగడానికి కావలసిన మార్కెటింగ్ మోటివేషనల్ తరగతులను నిర్వహించడం జరిగింది.ఉత్పత్తి చేసిన వస్తువుల నాణ్యత పరిమాణం వాటి గురించి సమగ్రంగా ఈ ట్రైనింగ్లో మహిళలు నేర్చుకోవడం జరిగింది. మహిళలకు డిజిటల్ తరగతుల ద్వారా తరగతులు నిర్వహించడం జరిగింది. ఇందులో మాస్టర్ ట్రైనర్ రవి,రిసోర్స్ పర్సన్ నిఖిల్రెడ్డి మహిళలు పాల్గొన్నారు.



సూర్య



### జిల్లా అధికారుల సొసైటీ

# నూతన కార్యవర్గం ఎన్నిక

**మంచిర్యాల,జూన్ 26, సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా అధికారుల హౌజ్ బిల్డింగ్ మ్యుచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్-మంచిర్యాల జిల్లా సభ్యుల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన జిల్లా అధ్యక్షుడు చాతరాజుల దుర్గాప్రసాద్ (ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి.) తెలిపారు. నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన



సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసినట్లు తెలిపారు. నూతన కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా యస్. కిషన్ (జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి), కోశాధికారిగా ఏ.పురుషోత్తం (జిల్లా వయోజన విద్య శాఖ ప్రాజెక్టు అధికారి), ఉపాధ్యక్షులుగా వి.గణపతి నాయక్ (జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి), ఆర్.శైలజ (జిల్లా ఇంటర్మీడియట్ అధికారి),అసిసోయట్ ప్రెసిడెంట్గా డి. వెంకటేశ్వర్రావు (జిల్లా పంచాయతీ అధికారి), కె. చిన్నయ్య (జిల్లా సంక్షేమాధికారి), సంయుక్త కార్యదర్శులుగా యస్. యాదయ్య (జిల్లా విద్యాధికారి), యన్.రాజేశ్వరి (జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి), యం.గంగారం (జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి), కె. తిరుపతి (లీడ్ డిస్ట్రిక్ మేనేజర్), ఆర్గనైజర్ కార్యదర్శిగా పి.రవీందర్ రెడ్డి (షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు), యం.స్వామిరెడ్డి (పంచాయతీరాజ్ ఈ.ఈ.), యం.శ్రీనివాస్ (ల్యాండ్ సర్వే), ముఖ్య సలహాదారులుగా సబావత్ మోతిలాల్ (జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)), నర్సింహాచారి (రోడ్లు-భవనాల శాఖ), న్యాయ సలహాదారులుగా యం. హారనాథ్ (జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్), కె. రాజ్వీరు (జిల్లా యువజన క్రీడా అధికారి), కార్యవర్గ సభ్యులుగా జి.గోపాల్ (జిల్లా పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్), వి.ఉదయ (డి.హెచ్.యస్.ఓ.), వై.గజానంద్ (జిల్లా మార్కెటింగ్ అధికారి)లు ఎన్నికైనట్లు తెలిపారు.

### కరెంటు స్తంబాన్ని

# కమ్మేసిన పొదలు

### - కరెంటు స్తంబం వద్ద వైర్ల మధ్యలో ఎగబాకిన చెట్లు

**వాంకిడి, జూన్ 26,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ఖమాన గ్రామంలో ఎస్సీ వాడలోని ఓ కరెంటు స్తంబం వద్ద పిచ్చి మొక్కలు, చెట్లు వైర్లను తాకుతూ ప్రమాదకరంగా మారాయి. పచ్చని మొక్కలు స్తంబాన్ని కమ్మేయడమే కాకుండా ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలు వైర్ల మధ్యలో నుంచి ఎగబాకాయి. వర్షా కాలంలో ముసురు వర్షాలు కురిస్తే విద్యుత్ సరఫరల అంతరాయం ఏర్పాడే అవకాశాలు ఉన్నాయని, అలాగే ఎవరైనా ఆ చెట్లను తాకితే ప్రాణనష్టం వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు భయందోళనకు గురవుతున్నారు. ఈ విషయాన్ని పంచాయతి అధికారులతో పాటు, విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా ప్రమాదకంగా మారిన మొక్కలను స్తంభం వద్ద నుంచి తొలగించాలని కోరుతున్నారు.



# గంజాయి, డ్రగ్స్ నిర్మూలన మన అందరి బాద్యత




**శ్రీరాంపూర్, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్:**

మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మాదక ద్రవ్యాల నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా బుధవారం గవర్నమెంట్ ఐటిఐ కాలేజ్ లో శ్రీరాంపూర్ పోలీసులు అవగాహన కార్యక్రమము, ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగినది.ఈ సందర్భంగా శ్రీరాంపూర్ సిఐ మోహన్ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ నిర్మూలన మన అందరి బాద్యత అని,యువత తమ శక్తియుక్తులను డ్రగ్స్ మాయలో పడి వృథా చేసుకోకూడదని ఒక్కసారి డ్రగ్స్ వాడినా అది వ్యసనంగా మారే ప్రమాదం ఉందన్నారు. సినిమాల్లో మాదకద్రవ్యాల వినియోగం అనేది యువత మనస్సులపై ప్రభావం చూపుతుంది. గంజాయి, డ్రగ్స్ వినియోగం ఒక సోషల్ స్టేటస్, ఫ్యాషన్ గా బావిస్తున్నారు ప్రస్తుతం యువత. విద్యార్థులు, యువత డ్రగ్స్కు దూరంగా ఉండాలని, అందమైన జీవితాన్ని గడపాలని అన్నారు. యువత, విద్యార్థులు డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. స్నేహితులు, దగ్గరివారు ఎవరైనా మత్తుపదార్థాలకు అలవాటు పడితె వెంటనే దూరంగా ఉండేలా కృషి చేయడం మన బాధ్యత అన్నారు. గంజాయి సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయి. ఆత్మహత్య ఆలోచనలు సైతం కలగడం, వ్యక్తులు తమను తాము గాయపరచుకోవడంతో పాటు ఇతరులపై దాడులు, హత్యలు, దొంగతనాల వంటి నేరాలకు పాల్పడే ప్రమాదం ఉంది. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ప్రధానంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు వింటూ ఉన్నత స్థానంలో స్థిరపడాలన్నారు. స్కూల్స్, కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ సేవిస్తున్నా, విక్రయిస్తున్నా ఆ సమాచారం తమకు అందిస్తే చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. గంజాయి అక్రమ రవాణా ,సరఫరా ,విక్రియంచే వారిపై కేసులు నమోదు చేసి జైలు కు పంపడం జరుగుతుందని ఒక్కసారి కేసు నమోదు ఐనట్లయితే ఎలాంటి ఉద్యోగ అవకాశాలు రాక భవిష్యత్తు నాశనం అయి ఇబ్బంది పడవలసి వస్తుంది అని సూచించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం శివాలయ రోడ్డు పనులకు భూమి పూజ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సూర్య మేజర్ న్యూస్ సిరికొండ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్ర భుత్వం చర్యలు తీసుకుంటుం దని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం సిరికొండ మండలకేంద్రంలోని ఎంఆర్ఓ కార్యాలయంలో 32 మంది లబ్ధి దారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లబ్దిదారులు,తదితరులు పాల్గొన్నారు.

### ఏబీవీపీ పిలుపుమేరకు ప్రభుత్వ ప్రైవేటు బడులు బంద్.

**ఆదిలాబాద్ టౌన్ ,సూర్య మేజర్ న్యూస్**

ఏబీవీపీ రాష్ట్ర బంద్ పిలుపు మేరకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాల బందు పాటించాలని ఏబీవీపీ పిలుపునిచ్చింది.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని,కార్పొరేట్ పాఠశాలలు ఆక్రమ ఫీజులను నియంత్రణ చట్టం తీసుకురావాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తుందని అన్నారు.అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల నియామకమును వెంటనే చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం



**కడెం, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్ :**

యువత మత్తుకు బానిసై తమ విలువైన జీవితమం ను కోల్పోవద్దని కడెం ఎస్.ఐ. కృష్ణ సాగర్ రెడ్డి అన్నారు. ప్రపంచ మదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా పోలీస్ సిబ్బందితో కలిసి మండలంలో యువకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై యువకులకు వివిధ సూచనలు చేసి, మంచి మంచి సలహాలు ఇచ్చినారు. మదకద్రవ్యాలకు బానిస కావడం వల్ల జరిగే నష్టాలను యువకులకు వివరించారు. ఇందులో కడెం పోలీసు సిబ్బంది, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

### అటవీ అధికారులు

# ఆదివాసుల మధ్య చిచ్చు పెట్టవద్దు



**కడెం,జూన్ 26, సూర్య మేజర్ న్యూస్ :**

అటవీ అధికారులు ఆదివాసీల మధ్య చిచ్చు పెట్టవద్దని రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఆత్రం రాజేశ్వర్, సలహాదారు అంకుశ్ రావులు అన్నారు. బుధవారం మండలంలోని నచ్చన్ నెలాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గోండ్ కూడా సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొన్నెళ్లు గా గోండు కూడా వాసులు పోడు వ్యవసాయం చేస్తున్న భూములను రీ లొకేషన్ పేరిట రాంపూర్, మైసంపేట్ వాసులకు కేటాయించి ఆదివాసుల మధ్య గొడవలకు దారి తీసారన్నారు. పోడు వ్యవసాయం చేస్తున్న తమకు భూములు పట్టాలిచ్చిన తర్వాత వారికి భూములను కేటాయించాలని డిమాండ్ చేశారు. అటవీ అధికారుల తీరుకు నిరసనగా పోడు భూములను దున్ని సాగుకు సిద్ధం చేశారు.తమ భూములు తమకు అప్పగించాలని లేనిచో ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు., వెడ్మ లక్ష్మణ్, అమృత్ రావు, నాగోరావు, రవీందర్, పరుశురాం, గెడం తుకారాం, తదితరులున్నారు.

# చేపల వేటకు వెళ్లి యువకుడు మృతి

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ మండలంలోని బావాపూర్ ( కె ) గ్రామానికి చెందిన పడాల నాగరాజు అనే వ్యక్తి చేపల పట్టడానికి బుదవారం రోజున సాయంత్రం బావాపూర్ ( కె ) గ్రామం గోదావరి నదిలోకి వెళ్లగా ప్రమాదవషాత్తు నీటిలో మునిగి చనిపోయాడు అని పోలీసులు తెలిపారు. గ్రామస్థులు సహాయం తో మృతుని శవాన్ని గోదావరిలో నుండి బయటకి తీసిమన్నారు.మృతుని తండ్రి పడాల గంగ నర్సయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఖానాపూర్ ఎస్సై లింబాద్రి తెలిపారు.



### యువత మత్తు పదార్థాలకు

# దూరంగా ఉండాలి

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్




**నిర్మల్ జూన్ 26 సూర్య మేజర్ న్యూస్**

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పిలుపునిచ్చారు.బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం నుండి ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు నిర్వహించిన ర్యాలీని అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల విద్యార్థులు, పోలీసులు, పట్టణ పుర ప్రముఖులు, విద్యాశాఖ, ఐసిడిఎస్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బందితో నిర్వహించిన ఈ ర్యాలీ "డ్రగ్స్ ను నిర్మూలిద్దాం యువతను కాపాడుదాం " "డ్రగ్స్ ను పక్కన పెట్టు జీవితాన్ని గాడిలో పెట్టు" అనే నినాదాలతో సాగింది. అనంతరం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు అలవాటు పడడం వలన శారీరక, మానసిక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు. మాదకద్రవ్యాల బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పాఠశాల, కళాశాలల స్థాయి నుంచి విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలని అన్నారు. మత్తు పదార్థలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, మాదక ద్రవ్యాల అమ్మకం, వినియోగం గురించి తెలిస్తే వెంటనే పోలీసు అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. మాదక ద్రవ్యాల రహిత సమాజం కోసం అందరూ పాటుపడాలని సూచించారు. అనంతరం మత్తు పదార్థాల నియంత్రణ కు సంబంధించి, అవగాహన పోస్టర్లను అధికారులు, యువతతో కలిసి అదనపు కలెక్టర్ ఆవిష్కరించి, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అధికారులు, విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రత్న కళ్యాణి, డిడబ్ల్యుఓ నాగమణి, డీఈవో రవీందర్ రెడ్డి, డిఎంహెచ్ఓ ధనరాజ్, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, రెవెన్యూ, తహసీల్దార్లు రాజు, సంతోష్, రెవెన్యూ, ఐసిడిఎస్, పోలీస్, ఎక్సైజ్ శాఖల అధికారులు, విద్యార్థులు, ఆశా కార్యకర్తలు, ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఎక్సైజ్ శాఖవారి ఆధ్వర్యంలో ర్యాలీ

**నిర్మల్ జూన్ 26, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మారకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఎక్సైజ్ ఎస్పీ అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల కట్టడికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ లక్ష్మణరావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




### గంజాయి, మత్తు పదార్థాల

# నిర్మూలనకై అవగాహన సదస్సు

**రామకృష్ణాపూర్, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్.**

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గంజాయి మత్తు పదార్ధాలు, మొదలైన అంశాలపై అవగాహనా సదస్సు కార్యక్రమాన్ని మందమర్రి ఏరియా రామకృష్ణపూర్ సివిల్ కార్యాలయంలో పనిచేస్తున్న సింగరేణి కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులకు బుధవారం ఉదయం అవగాహన కార్యక్రమాన్ని రామకృష్ణాపూర్ ఎస్సై జి రాజశేఖర్ నిర్వహించారు, అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎస్సై మాట్లాడుతూ గంజాయి మత్తు పదార్ధాలు నిర్మూలన కొరకు ప్రజలు అందరూ సహకరించాలని,సమాజంలో ఒక వ్యక్తి చెడు వ్యసనాలకు అలవాటు పడితే తల్లిదండ్రులు ఎప్పటికప్పుడూ వారిలో వస్తున్న మార్పులను గమనిస్తూ ప్రాథమిక స్థాయిలో గుర్తించినట్లతే వాటి బారి నుంచి వారిని కాపాడ వచ్చన్నారు.ప్రస్తుత రోజుల్లో అన్ని ప్రాంతాల్లో మత్తు పదార్థాల వినియోగం అధికంగా కావడంలో నేడు ఇది సామాజిక సమస్యగా పరిగణించబడుతోంది. ఇలాంటి సామాజిక. సమస్యను రూపుమాపడంతో అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావల్సి వుంటుందని ఇందులో భాగంగా ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం. లాంటి చర్యలకు పాల్పడినట్లుగా.ఎవరిలోనైనా గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు, సమాచారం అంధించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, కావున గంజాయి రహిత ప్రాంతంగా గుర్తింపబడటంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అన్నారు.యువత గంజాయి, మత్తుపదార్థాల బారిన పడకుండా వారి భవిష్యత్తు దృష్ట్యా మత్తు పదార్థాల సరఫరా, ఉత్పత్తి చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపి వారి మీద కేసులు పెట్టడం జరుగుతుందని తెలిపారు, ఈ సందర్భంగా డ్రగ్స్ నిర్మూలన మన అందరి బాధ్యత అని, డ్రగ్స్ నిర్మూలన కోసం తాము కూడా కట్టుబడి ఉండి పోలీసులకు సహాయం చేస్తామని డ్రగ్స్ వ్యాప్తిని అరికట్టడంలో పోలీసులకు సహకరిస్తామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ ప్రతిజ్ఞ చేశారు.

### యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి
### -గంజాయి, కల్తీ మద్యం పై అవగాహన



**పెంబి, జూన్ 26,సూర్య మేజర్ న్యూస్:**

గంజాయి, డ్రగ్స్, కల్తీ మద్యంకు అందరూ దూరంగా ఉండాలని పెంబి ఎస్సై ఆర్ శంకర్ అన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పెంబి మండల కేంద్రంలో ప్రజలతో సమావేశమై గంజాయి, కల్తీ మద్యం పై అవగాహన కల్పించారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి అవగాహన కార్యక్రమంను చేపట్టారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది భీమరాజు, నవీన్, ధనరాజ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత

**నిర్మల్ జూన్ 25 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలో చిన్నారికుంట ఆరాధ్య పదవ జయంతి వేడుకలను సందర్భంగా పేద విద్యార్థులకు రూ .2 లక్షల ఆర్థికసాయాన్ని మంగళవారం నిర్వాహకులు డాక్టర్ రమనేశ్వర్ స్రవంతి దంపతులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పాల చక్రధారి మాట్లాడుతూ.. 12 మంది పేద విద్యార్థులకు విద్యా అవసరాల నిమిత్తం నగదును అందజేశామన్నారు.



### మిత్రబృందం ఏకమై బాల్య మిత్రునికి అండగా నిలిచారు

**మందమర్రి టౌన్, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్.**

ఆపదలో ఉన్న తమ బాల్య మిత్రునికి మిత్ర బృందం ఏకమై అండగా నిలిచారు. మందమర్రి పట్టణానికి చెందిన బుబత్తుల రమేష్ రోడ్డు ప్రమాదంలో గాయాల పాలై ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని విషయం తెలుసుకున్న అతని చిన్ననాటి బాల్య మిత్రులు మిత్రునికి అండగా నిలిచి, ఆర్థిక సహాయం అందజేసి, తమ మానవత్వం చాటుకున్నారు. మందమర్రి పట్టణంలోని మేదర బస్తీ ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో రమేష్ తో పాటు ఏడోవ తరగతి చదివిన బాల్య స్నేహితులు అందరూ కలిసి సేకరించిన 17వేల రూపాయల నగదును బుధవారం రమేష్ కుటుంబానికి అందించి స్నేహభావాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు ఏ లక్ష్మీనారాయణ, గట్టు శ్రీనివాస్, సామల సత్యనారాయణ, కే శంకర్, ఎస్ సంపత్, పి తిరుపతిరెడ్డి, ఎస్ గంగన్న, బొడ్డుపల్లి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### పోగొట్టుకున్న పర్సును అందజేసిన బ్లూ కోర్ట్ సిబ్బంది

**మందమర్రి టౌన్, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో పోగొట్టుకున్న పర్సును బుధవారం పట్టణ బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ కే గోపాల్ బాధిత మహిళకు అందజేశారు. పట్టణ పాత బస్టాండ్ ఆటో స్టాండ్ వద్ద సుజాత అనే ఆశ వర్కర్ గాంధీనగర్ నుండి పని నిమిత్తం మంచిర్యాలకు వెళ్లే సమయంలో ఆమె పర్సు పడిపోయింది. ఆ పర్సులో విలువైన వస్తువులు ఉన్నాయని గుర్తించిన ఆటో డ్రైవర్లు ఈ సమాచారాన్ని పోలీసులకు సమాచారం అందించారు. స్పందించిన పట్టణ బ్లూ కోర్ట్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరి, విచారణ జరిపి బాధితురాలు ఆశా వర్కర్ సుజాత కు పోగొట్టుకున్న పర్సును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు రాజేష్, సంజీవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. కాగా పోగొట్టుకున్న పర్సును మహిళకు అందించడంలో కృషిచేసిన పోలీస్ కానిస్టేబుల్ కే గోపాల్ ను మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ లు అభినందించారు.

### కాలనీలకు నీటి సరఫరాలో ఇబ్బందులు కలగకుండా
### చూసుకోవాలి- జిఎం మనోహర్

**మందమర్రి టౌన్, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి ఉద్యోగుల కాలనీలకు నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సింగరేణి ఏరియా జిఎం ఏ మనోహర్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం చతులాపూర్ గ్రామంలోని నీటి సరఫరా పైపులైన్ పనుల పురోగతిని అదేవిధంగా కేకే 5 ఫిల్టర్ బెడ్ స్థితిగతులను పరిశీలించి, వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా నీటి క్లోరినేషన్, ఫిల్టరైజేషన్ ను తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ డిజిఎం శ్రీనివాసులు, రామకృష్ణాపూర్ సివిల్ ఎస్ఈ శ్రీధర్, సివిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నేషనల్ హైవే రోడ్డు పనులను

# పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**ఖానాపూర్ టౌన్ జూన్ 26 సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ పట్టణంలోని కొమరం భీమ్ చౌరస్తా వద్ద జరుగుతున్న నేషనల్ హైవే రోడ్డు పనులను ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం పరిశీలించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ హైవే రోడ్డు పనులు జరుగుతుండడం వలన ఇక్కడికి దగ్గరలో గల డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు జాగ్రత్తగా రోడ్డు దాటాలని అన్నారు.మూలమలుపు వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాలు జరగకుండా చూడాలని నేషనల్ హైవే అధికారులతో మాట్లాడినాడు. ఎక్కడైతే ప్రమాదం జరుగుతుందో అక్కడ సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కావలి సంతోష్ , నాయకులు నాయిని సంతోష్ ,పరిమి సురేష్,అమానుల్లా ఖాన్ , కౌన్సిలర్ కిషోర్ నాయక్ , మున్సిపల్ కమిషనర్ మనోహర్ , మున్సిపాలిటీ ఏ ఈ తిరుపతి , నేషనల్ హైవే అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### కుంటాల జలపాత ప్రాంతాన్ని

# పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఆదిలాబాదు,జూన్26,సూర్య మేజర్ న్యూస్**

కుంటాల జలపాతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి జిల్లా అటవీ శాఖ అధికారి చేసిన ప్రతిపాదనలు పరిశీలించడానికి బుదవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా జిల్లా అటవీ శాఖ అధికారి ప్రశాంత్ బాజీరావ్ పాటిల్‌తో కలసి రహదారుల పై జిల్లా లెవల్ కో ఆర్డినేషన్ మీటింగ్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాల్గొని అనంతరం కుంటాల జలపాతాన్ని పర్యాటక కేంద్రంగా మార్చేందుకు టూరిజం పాయింట్,హరిత రిసార్ట్, కాంపౌండ్ వాల్, కాటేజేస్ కై స్థల సేకరణ, చెక్ డ్యామ్ లను జిల్లా పాలనాధికారి జిల్లా అటవీ శాఖ అధికారితో కలసి పరిశీలించారు.కుంటాల జలపాతం నేరడిగొండ నుండి 12 కిలో మీటర్ల దూరంలో కుంటాల జలపాతం ఉంది.ఇది రాష్ట్రంలోనే అతి ఎత్తైన జలపాతం.ఈ అద్భుతమైన జలపాతం విస్తృతంగా ప్రవహించేటప్పుడు జలదారులు కన్నుల పండుగగా చూపరులను విశేషంగా కట్టిపడేస్తుంది.ఈ సందర్భంగా కుంటాల జలపాతాన్ని పర్యాటక కేంద్రంగా మార్చేందుకు అన్ని హంగులతో సరికొత్తగా ముస్తాబు చేయడానికి ఆ ప్రాంతాన్ని అంతా పరిశీలించారు.ఈ ప్రాంతంలో హరిత రిసార్ట్, కంపౌండ్ వాల్, కాటేజెస్, తదితర మౌళిక వసతులు కల్పించడం కోసం ఆ ప్రాంతంలో మూడు నాలుగు చోట్ల పరిశీలించారు.అంతకు ముందు కలెక్టరేట్ సమావేశ మందిరంలో రహదారుల పై జిల్లా లెవల్ కో ఆర్డినేషన్ మీటింగ్ లో మాట్లాడుతూ ఆర్ అండ్ బి ,పి ఆర్, ఐటీడీఏ శాఖ ల ద్వారా చేపడుతున్న అటవీ రహదారి నిర్మాణ అభివృద్ధి పనుల సమస్యల పై సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఎక్కడెక్కడ పెండింగ్ ఉన్న వివరాలు, త్వరగా ప్రారంభించేందుకు సన్నాహాల పై అడిగి తెలుసుకున్నారు.వంతెనలు, రహదారులకు సంబందించి అతి త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లాలో అటవీ క్లియరెన్స్ కోసం రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు వివిధ దశలో ఉన్న ఆర్ అండ్ బి 5, పి ఆర్, 12, ఐటీడీఏ 22 శాఖల ద్వారా ఉన్న 39 .ఆర్ అండ్ బిలో తదితర అదిలాబాద్ టూ బోథ్, వయా మొరండి – నందిగాం, బోథ్ టూ నేరడిగొండ, బోథ్ టూ అడెల్లి, తదితర శాఖలకు సంబంధించిన రోడ్ల నిర్మాణం పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ. వినోద్ కుమార్, జీవకార్ రెడ్డి, ట్రైబల్ ఈఈ.భీమ్ రావ్, ఆర్ అండ్ బి నర్సయ్య , డిప్టి సురేష్ , ఇంజనీర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**ముధోల్, జూన్26 ,సూర్య మేజర్ న్యూస్**

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రిన్సిపాల్ జబ్బార్ అన్నారు. బుధవారం భైంసా పట్టణంలోని మైనారిటీ గురుకుల విద్యాలయంలో మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని ఉపాధ్యాయులు, విద్యార్థులతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వల్ల విద్యార్థుల జీవితాలు నాశనం అవుతున్నాయని, ఆరోగ్యం పాడవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సాయినాథ్, నర్సింగ్ ఆఫీసర్ దీప్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.



### అందవెల్లి బ్రిడ్జి వద్ద

# ఎమ్మెల్యే దీక్ష చేపట్టడం విడ్డూరం

### ...ఎమ్మెల్యే కు పని లేకుంటే నేను పని కలిపిస్తా

### ...కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి రావి శ్రీనివాస్

**కాగజ్ నగర్, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్ నగర్ మండలంలోని అందవెల్లి బ్రిడ్జి వద్ద సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు దీక్ష చేపట్టడం విడ్డూరంగా ఉందని, ఎమ్మెల్యేకు పని లేకుంటే నేను పని కల్పిస్తానని సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి రావి శ్రీనివాస్ అసహనం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక డిఎస్పీ కార్యాలయం ముందు ఆయన విలేకరుల తో మాట్లాడుతూ..ఎమ్మెల్యే వంద రోజుల్లో వంద కోట్లు తెచ్చిన అని చెప్పడం ఏమిటోనని, అందవెల్లి బ్రిడ్జి తాత్కాలిక




వంతెన కొట్టుకుపోవడంతో తాను అధికారులకు తెలియజేయడంతో వారు తక్షణమే స్పందించి పనులను మొదలు పెట్టి ట్రాక్టర్ల ద్వారా మట్టి పోయడం ప్రారంభిచారని, పనులు జరుగుతుండగా ఎమ్మెల్యే పదవి లో ఉండి దీక్ష చేయడం వింతగా ఉందని అన్నారు. సిర్పూర్ నియోజకవర్గంలోని ప్రతి మండలంలోని ఎమ్మెల్యే, ఆయన కుటుంబ సభ్యుల అరాచకాలు పెరిగిపోతున్నాయని, పలువురిపై అక్రమ కేసులు పెట్టిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఈ సందర్భంగా రావి శ్రీనివాస్ ఆరోపించారు. పోడు రైతులకు తమ ప్రభుత్వం న్యాయం చేస్తోందని, పోడు వ్యవసాయదారులకు అధికారులతో మాట్లాడి వారికి న్యాయం చేస్తా ఉంటే, అంకుసాపూర్ గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే పోడు వ్యవసాయ దారులు, అధికారులకు మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. కొండపల్లి లో సైతం ఎమ్మెల్యే ఇదే తరహా లో రాజకీయం చేశారని గుర్తు చేశారు. అనంతరం తప్పుడు కేసుల పై స్థానిక డిఎస్పీ కరుణాకర్ కు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్దాల దేవయ్య, ఎంపీపీ డుబ్బుల నానయ్య, జడ్పీటీసి డుబ్బుల వెంకన్న, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### మాదకద్రవ్యాలకు విద్యార్థులు, యువత

## దూరంగా ఉండాలి... డీఎస్పీ కరుణాకర్

**కాగజ్ నగర్, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్:**

మాదక ద్రవ్యాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని కాగజ్‌నగర్ డీఎస్పీ ఎ. కరుణాకర్ అన్నారు. బుధవారం స్థానిక కాగజ్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ లో మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా డీఎస్పీ పాల్గొని మాట్లాడారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నారని, మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితం సర్వ నాశనం అవుతుందన్నారు. వాటికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని తెలిపారు. ఒకప్పుడు పట్టణాలు, నగరాలకే పరిమితమైన మత్తు పదార్థాల జాడ్యం ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలకు పాకిందన్నారు. మత్తు పదార్థాలు వివిధ రూపంలో కళాశా లలు, పాఠశాలల విద్యార్థులకు చేరుతున్నాయన్నారు. డ్రగ్స్, గంజాయి విక్రయించిన, వినియోగించిన నేరమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ తుత్తూరు శంకరయ్య, ఎస్సై అంజన్న, మహేందర్ విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




### జిల్లా అదనపు కలెక్టర్‌గా

# విశిష్ట సేవలు అందించిన బి.రాహుల్

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,జూన్ 26, సూర్య మేజర్ న్యూస్ :**



జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా పనిచేసి సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ – భద్రాచలం ప్రాజెక్టు అధికారిగా పదోన్నతిపై వెళ్లిన బి.రాహుల్ జిల్లాకు విశిష్ట సేవలు అందించారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో



గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మానం కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్,జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్సింగ్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వి.రాములు, హరికృష్ణ, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి.దుర్గాప్రసాద్లతో కలిసి హాజరై బి.రాహుల్ దంపతులను శాలువాలు,పుష్పగుచ్చాలతో సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా బి.రాహుల్ జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో జిల్లాలో అనేక ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టారని, జిల్లాలో ప్రజా ప్రయోజన కార్యక్రమాలలో జిల్లా అధికార యంత్రాంగంతో మమేకమై పని చేశారని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్గా గ్రంథాలయ అభివృద్ధి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, జిల్లాలో ప్రజలకు త్రాగునీరు అందించడంలో నోడల్ అధికారిగా,శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అహర్నిశలు విశేష కృషి చేశారని అన్నారు. ఈ సందర్భంగా బి.రాహుల్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా విధులు నిర్వహించినందుకు సంతోషంగా ఉందని, విధి నిర్వహణలో సహకరించిన జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, తహశిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మత్తు పదార్థాలతో జీవితాలను

## నాశనం చేసుకోవద్దు - ఎస్ఐ ఆంజనేయులు

**కాసిపేట, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్**

మత్తు పదార్థాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దని దేవాపుర్ ఎస్ఐ ఆంజనేయులు సూచించారు. కాసిపేట మండలంలోని ధర్మారావు పేట జిల్లా పరిషత్ హై స్కూల్లో బుధవారం విద్యార్థులకు మత్తు పదార్థాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,బాగా చదువుకొని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



### యువత చెడు వ్యసనాలకు

## అలవాటు పడద్దు..సీఐ అల్లం నరేందర్

### - ఘనంగా ఇంటర్నేషనల్ యాంటీ డ్రగ్ అండ్ ఇల్లిసిట్ ట్రాఫికింగ్ డే

**లక్షెట్టిపేట: సూర్య మేజర్ న్యూస్**

యువత మత్తుపదార్థాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సిఐ అల్లం నరేందర్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని పాత బస్టాండ్ నుండి ప్రారంభించి ఉత్కూర్ చౌరస్తా వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా



సిఐ మాట్లాడుతూ యువత డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాల ద్వారా జీవితాన్ని, భవిష్యత్తును పాడు చేసుకోవద్దని యువతకు పిలుపు నిచ్చారు. ఎవరైనా డ్రగ్స్ అమ్ముతున్నట్టు తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట ఎస్సై చంద్రకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## అసత్య ఆరోపణలు చేస్తున్న సిడిపిఓపై చర్యలు చేపట్టాలి

**నిర్మల్ ప్రతినిధి జూన్ 26, సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ ఐసిడిఎస్ పరిధిలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని ఆధారాలతో వివిధ పత్రికలలో వచ్చిన వార్తా కథనాలను ఖండించకుండా స్పందించిన సిడిపిఓ అసత్య ఆరోపణలు చేస్తూ, వార్తా కథనాలు రాసిన జర్నలిస్టులపై బూతు పురాణాలు చేయడమే కాకుండా అక్రమ సంబంధాలను కట్టబెట్టి బ్లాక్ మెయిల్ చేస్తున్న సిడిపిఓ సరిత పై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం టి యు డబ్ల్యూ జే ఐ జే యు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, జిల్లా ఎస్పీ కార్యాలయంలో జర్నలిస్టులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొండూరి రవీందర్, వెంక గారి భూమయ్యలు మాట్లాడుతూ చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ఖానాపూర్ సిడిపిఓ వార్తా కథనాలు రాసిన జర్నలిస్టులను ఇష్టారీతిన తిడుతూ తప్పుడు ఆరోపణలు చేస్తుందని, బ్లాక్మెయిల్ చేసే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. బ్లాక్మెయిల్ రాజకీయాలకు తెరతీస్తున్న సిడిపిఓపై వెంటనే విచారణ జరిపి వాస్తవాస్తవాలను బయటకు తీయాలని, ఆ అధికారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా తీవ్రస్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. కొంతమంది అధికారులు, రాజకీయ నాయకుల అండదండలతో జర్నలిస్టులు రాసే వార్తలన్నీ తప్పుల తడకలు అంటూ, అక్రమ సంబంధాలను అంటగడుతూ లేనిపోని అబండాలు వేస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఇలా తప్పుడు ఆరోపణలు చేయడం వల్ల మహిళ అధికారులు ఉన్న కార్యాలయంలోకి జర్నలిస్టులు వెళ్లకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. జర్నలిస్టులపై అసత్య ప్రచారం చేసి జర్నలిస్టుల పరువు ప్రతిష్టలకు భంగం కలిగిస్తున్న ఖానాపూర్ ప్రాజెక్టు అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కిందిస్థాయి ఉద్యోగులను ఇబ్బందులు పెడుతూ డబ్బులు వసూలు చేయడమే కాకుండా, నెలనెలా డబ్బులు వసూలు చేస్తున్న వైనాన్ని వాస్తవాలతో వెలికి తీసినందుకు కిందిస్థాయి ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. వార్తా కథనాలు ప్రచురితం కావడంతో హుటాహుటిన అంగన్వాడీ టీచర్లతో ర్యాలీ తీసి వాస్తవాలను అబద్ధాలుగా సృష్టించే ప్రయత్నం చేస్తూ, జర్నలిస్టుల భార్యాభర్తల మధ్య చిచ్చు పెడుతూ సంసారం విడదీసే విధంగా వ్యవహరిస్తున్నారని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు గాండ్ల రాజశేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రమోద్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ ,పోశెట్టి, రవీందర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ కుమార్, జిల్లా కార్యదర్శి హనుమాన్లు, జిల్లా కమిటీ సభ్యులు నరేష్ ,కృష్ణమోహన్, శంకర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

### కన్వేయన్స్ డ్రైవర్ల సమస్యల పరిష్కారం కొరకు

## సీ&ఎండిని కలిసిన ఏఐటియుసి నాయకులు



**రామకృష్ణాపూర్, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణిలో పనిచేస్తున్న కన్వేయన్స్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారం కొరకు కొత్తగూడెం శాసనసభ్యులు కునంనేని సాంబశివరావు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ సీ & ఎండి బలరాం నాయక్ ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత రెండు నెలలుగా కన్విన్స్ డ్రైవర్ల వేతనాలు కాంట్రాక్టర్లు చెల్లించడం లేదనీ వారికి సీఎం పీఎఫ్ డబ్బులను కూడా చెల్లించ కుండా కాంట్రాక్టర్లే దండుకుంటున్నారని కన్వెన్స్ డ్రైవర్లకు సీఎం పిఎఫ్ అమలు చేసిన యాజమాన్యం కాంట్రాక్టర్లచే చెల్లించే విధంగా చూడాలని కన్వెన్స్ డ్రైవర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని భూ నిర్వాసితులకు సింగరేణి యాజమాన్యం టెండర్లు ఇస్తే కొందరు దళారులు ఆ టెండర్లను సబ్ టెండర్లకు ఇచ్చి డ్రైవర్లను కనీస వేతనాలు చెల్లించకుండా మోసగిస్తున్నారని భవిష్యత్తులో ఈ టెండర్లను భూ నిర్వాసితులకు లేదా నిరుద్యోగులైన సింగరేణి కార్మికుల పిల్లలకు ఇవ్వాలనీ సి& ఎండి దృష్టికి తీసుకువెళ్లగా వారు సానుకూలంగా స్పందించి వెంటనే ఉన్నతాధికారులకు కన్వెన్స్ డ్రైవర్లకు కాంట్రాక్టర్లు సీఎం పిఎఫ్ చెల్లించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్ ప్రధాన కార్యదర్శి అక్బర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సమస్యలు పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి.జడ్పీ చైర్మన్ విజయ లక్ష్మీ.

**సారంగాపూర్ జూన్ 26 సూర్య మేజర్ న్యూస్**

చివరి సర్వసమావేశానికి జడ్పీ చైర్మన్ విజయ లక్ష్మీ హాజరై గ్రామాల్లో సమస్యలను పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. బుధవారం మండల సర్వ సభ్య సమావేశం అధ్యక్షులు ఆడే సవిత బాయి అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాలలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధిపై ఎంపిటిసిలు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. వివిధ శాఖల అధికారులు, ప్రజాతీసుకువచ్చారు. వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ప్రగతి నివేదికను చదివి వినిపించారు.చించోలి(బి) ఎంపీటీసీ వెంకటరమణారెడ్డి గ్రామాలలో (విద్యుత్) కరెంట్ తరచూ పోతుందన్నారు. సమస్యను సభ దృష్టికి తెచ్చారు అలాంటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటానని విద్యుత్ అధికారి సాయి కిరణ్ తెలిపాడు. ప్రజా పాలన దరఖాస్తులు తీసుకోవాలని సంబ్సిడి అర్హులైన వారికి అందెలచూడాలని కోరారు.అనంతరం ఎంపీపీ ఆడే సవిత బాయి,జడ్పీటీసీ రాజేశ్వర్ రెడ్డి,వైస్ ఎంపీపీ పథని రాధ, ఆయా గ్రామాల ఎంపీటీసీ సభ్యులకు,మండల కో ఆప్షన్ సభ్యునికి శాలువా కప్పి సన్మానించారు. వీడుకోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్లు నారాయణ రెడ్డి, మాణిక్ రెడ్డి, ఎంపీడీవో లక్ష్మీ కాంతారావు,తహశీల్దార్ శ్రీదేవి. ఎంపీవో తిరుపతి రెడ్డి,ఏంఈఓ మధుసుధన్, ఈఓ రాజశేఖర్ రెడ్డి ఆర్ డబ్లుఎస్ ప్రకాష్, పిఆర్ ఏఈ శరత్ కుమార్,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఏబీవీపీ బంద్ విజయవంతం

**ఖానాపూర్ టౌన్ జూన్ 26 సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలో నెలకొన్న విద్యా సమస్యలను ప్రశ్నిస్తూ, తక్షణమే పరిష్కారం చూపాలని కోరుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన విద్యాసంస్థల బంద్ నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో విజయవంతం అయింది. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ విద్యా వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేటట్లు చూడాలని, ప్రభుత్వ కళాశాలల్లో, పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలని అన్నారు.

## అనుమతి లేని ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి



**నిర్మల్ జూన్ 25, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాలోని అనుమతి లేని ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివాజీ గౌడ్ తెలిపారు. అన్ని ప్రైవేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకి ఉచిత విద్యను అందించాలని కోరారు. ప్రవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలుపరచాలని అలాగే అన్ని ప్రైవేట్ స్కూళ్లలో తరగతుల వారిగా ఫీజుల వివరాలు నోటీస్ బోర్డ్ పై పెట్టాలన్నారు.

## బంకరు పనులను పర్యవేక్షించిన ఏ.ఎస్.ఓ. రవీందర్



**రామకృష్ణాపూర్, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియాలో రామకృష్ణాపూర్ సిఎస్పీలో జరుగుతున్న మెరిట్ బంకర్ పనులను బుధవారం ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్ పర్యవేక్షించారు. ఎప్పటికప్పుడు బంకరులో వాటర్ స్ప్రే చేసిన తరువాతనే బంకరు మరమ్మత్తులను పురమాయించాలని వారు తెలిపారు.లోడింగుకు ఆటంకం కలగకుండా అదేవిధంగా పూర్తి రక్షణవహించి మెరిట్ బంకరు మరమ్మత్తులు ఉండాలని అనునిత్యం పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. ఎస్.ఓ.పి. మెరిట్ పనులను నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్మికులతో కూడా హిందీలో చర్చించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఓ. రవీందర్, సిఎస్పీ ఇంఛార్జ్ ఇంజనీర్ చంద్రమౌళి, డి.వై.ఎస్.ఈ. అశోక్ రెడ్డి,సూపర్ వైజర్స్ పాల్గొన్నారు.

## చిత్రకళలో రాష్ట్ర స్థాయి అవార్డులు సాధించిన అరుష్

**నిర్మల్ ప్రతినిధి జూన్ 26,, సూర్య మేజర్ న్యూస్**

మామడ మండలం గాయిట్పల్లికి చెందిన అరుష్ చిత్రకళలో అద్భుత ప్రతిభ కనబరుస్తూ ఔరా అనిపిస్తున్నాడు. జీవితంలో మనకు నచ్చిన పని చేస్తే తప్పకుండా సక్సెస్ అవుతామని అరుష్ పేర్కొన్నాడు. ఇంటర్ పూర్తి చేసిన అరుష్ సమాజానికి సందేశాన్నిచ్చే ఎన్నో చిత్రాలు గీసి రాష్ట్ర స్థాయిలో అవార్డులు కైవసం చేసుకున్నాడు. దీంతో అతడిని లంబాడా హక్కుల పోరాట సమితి జేఏసీ నాయకులు అశోక్ నాయక్, రోహిదాస్, తదితరులు అభినందించారు.



## గ్రామ పంచాయతీ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలపై యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ధర్నా

**నిర్మల్ జూన్ 26, సూర్య మేజర్ న్యూస్**

11వ నెల నుంచి 9 నెలల పెండింగ్ వేతనాలు,మల్టి పర్పస్ రద్దు పై ప్రభుత్వ అలసత్వం సరికాదు. చాగంటి వెంకటయ్య,గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ & వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మెనసురేష్ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం 3 గంటల పటు ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ గారికిపత్రం ఇవ్వడం జరిగింది. సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెనసురేష్‌లిమాట్లాడుతూ నిర్మల్ జిల్లా వ్యాపితంగా 1400 పైగా కార్మికులు పని చేస్తున్నారు వీరికి గత 11నెల నుంచి జీతాలు రావడం లేదు.రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో మీ గొంతుకై సమస్యలపై ప్రభుత్వానికి తెలియజేస్తా జారే ఆదినారాయణ, అశ్వారావుపేట శాసన సభ్యులు రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అయినప్పటికీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని,ఎనిమిది నెలల వేతనాలు పెండింగ్,మల్టి పర్పస్ రద్దు సమస్యలపై ప్రభుత్వ అలసత్వం సరైంది కాదని గ్రామ పంచాయతీ ఉద్యోగుల & కార్మిక అన్నారు.గ్రామ పంచాయతీ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలపై యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కలక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా జరిగింది.ధర్నా సందర్భంగా బొమ్మెనసురేష్ ప్రసంగిస్తూ ప్రభుత్వాలు మారినా,పాలకులు మారినా కార్మికులు సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామి అమలు చేయడం లేదని అన్నారు.సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి ని,మంత్రి సీతక్కని ఐదు సార్లు కలిసి విన్నవించినా పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నారని,ఆచరణలో ఒక్క సమస్య పరిష్కారం కాలేదని అన్నారు.ఎనిమిది నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉంటే కార్మికులు ఏమి తిని బతకాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.కార్మికుల జీవితాలకు భద్రత లేదని,మల్టి పర్పస్ విధానం వచ్చిన తర్వాత కార్మికులు ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని అన్నారు.చేతులు,కాళ్ళు తెగిపోతున్నా,శరీరం అస్తవ్యస్తమైన పట్టించుకునే నాథుడే కరువయ్యాడని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కలక్టరేట్ ధర్నాలతో ఐనా సమస్యల పరిష్కారం పై ప్రభుత్వం దృష్టి పెట్టాలని లేని యెడల రాబోయే బడ్జెట్ సమావేశాల్లో చలో హైద్రాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.కార్మికులకు ప్రమాద భీమా సౌకర్యం మన జిల్లాలో బ్యాంకర్స్ ని పిలిచి మాట్లాడి తగిన పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తామని,ఆదివారాలు,పండుగ సెలవులు అమలు కోసం,ఇతర సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి శ్రీనివాస్ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎన్ .నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్, పోశెట్టి, జిల్లా సహాయ కార్యదర్శి లింగన్న, వీలాష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**నిర్మల్ జూన్ 26, సూర్య మేజర్ న్యూస్**

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యువత సన్మార్గంలో నడిచేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన పెంచేందుకు ఊరూరా అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## బాధిత కుటుంబానికి మిత్రుల చేయూత

**నిర్మల్ జూన్ 26, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ మండలం రత్నాపూర్ కాండ్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్, గీత దంపతులు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో భార్యాభర్తలిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న వడ్యాల్ ఉన్నత పాఠశాలలో 2000-01 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు మానవతాదృక్పథంతో వైద్య ఖర్చుల నిమిత్తం రూ.32,300 నగదును బుధవారం వారికి అందజేశారు.



శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మొక్కలు

## నాటిన బిజెపి నాయకులు

**రామకృష్ణాపూర్, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్.**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వర్ధంతి వేడుకల సందర్భంగా రామకృష్ణాపూర్ మున్సిపాలిటీలోని వెంకటేశ్వర టెంపుల్ లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో భాగ్య జయంతా పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శులు కట్ట ఈశ్వర చారి, మాసు సత్యనారాయణ. పట్టణ ఉపాధ్యక్షులు వైద్య శ్రీనివాస్. మోత్కూరు దేవేందర్. తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్.కు శాలువతో సన్మానం

**లక్షెట్టిపేట: సూర్య మేజర్ న్యూస్**

బహుజనులు, అంబేద్కరిస్టులు అభివృద్ధి బాటలో నడవాలని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు తొగరు రాజు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్ చంద్ కు బొకే, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయ సాధనకై కృషి చేయాలన్నారు. రైతుల పక్షాన పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మ నారాయణ, చిప్పకుర్తి నారాయణ, మాలెం చిన్నయ్య, ఆసాది పురుషోత్తం, చుంచు రమేష్, ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, వైస్ ప్రెసిడెంట్ వైరం లింగన్న, గరిసె రవీందర్, లింగంపల్లి సుధాకర్, చామనపల్లి దుర్గాంజనేయులు, గుత్తికొండ శ్రీధర్, మామిడి సన్నీ, ప్రేమ్ సాగర్, సత్తయ్య, ప్రసాద్, పెండెం రాజశేఖర్, పెండెం సత్తయ్య, తొగరు ప్రసాద్, అలుగునూరి నరేష్, మినుముల శాంతి కుమార్, వేముల ప్రేమ్ సాగర్, ఏసన్న, చాతరాజు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## భైంసాలో ఘనంగా అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం , అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

**భైంసా,జూన్ 26,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు భైంసా పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నుండి కళాశాల వరకు మాదకద్రవ్యాల దుర్వినియోగం పైన అవగాహన కల్పిస్తూ ర్యాలీని నిర్వహించారు.అనంతరం కళాశాల విద్యార్థులకు మాదకద్రవ్యాల దుర్వినియోగంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు.అదేవిధంగా కళాశాలలో సామూహికంగా మాదకద్రవ్యాల దుర్వినియోగం పై ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులందరూ మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అలాగే మాదకద్రవ్యాలను వినియోగిస్తున్న వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్,కళాశాల అధ్యాపకులు సుభాష్, సత్యశీల తదితరులు ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేపట్టాలి - తహశీల్దార్ కు వినతిపత్రం

**వాంకిడి, జూన్ 26,సూర్య మేజర్ న్యూస్,**

మండలంలో 2023 వ సంవత్సరంలో జరిగిన వివాహాలకు సంబంధించి కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తిక్ ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దార్కు వినతిపత్రం అందజేశారు. లబ్ధిదారులు వివాహానంతరం కళ్యాణ లక్ష్మికి దరఖాస్తు చేసుకుని ఏడాది గడిచిన చెక్కుల అందక ఇబ్బందులు పడుతున్నారని, పెళ్ళిళ్లకు చేసిన అప్పులు తీర్చలేక నానా అవస్థలు పడుతున్నారని వినతిపత్రం ద్వారా తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే చెక్కులు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ ఐ మండల అధ్యక్షుడు దుర్గం నిఖిల్, తిరుపతి. తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో

## మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు

**మందమర్రి టౌన్, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్.**

అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం కేకే5 గనిపై మత్తు పదార్థాల వలన కలిగే దుష్ప్రభావాల అంశం మీద ఎస్ఐ రాజశేఖర్, కేకే 5 మేనేజర్ అల్లావుద్దీన్ తో కలిసి మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి సింగరేణి కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా మందమర్రి ఎస్సై శివనీతి రాజశేఖర్ ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలోని విద్యార్థినిలకు "నీవు ఆంటీ డ్రగ్ సైనికునివి అయితే మత్తు పదార్థాల నిర్మూలనకు ఎటువంటి చర్యలు తీసుకుంటావు" అనే అంశం మీద నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు తెలంగాణ నార్కొటిక్ బ్యూరో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ నుండి వచ్చిన అప్రిషియేషన్ లెటర్లను ఎస్ఐ ఎస్ రాజశేఖర్ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బాపు, పోలీస్ కానిస్టేబుల్స్ గోపాల్, శ్రీనివాస్, మహిళా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం - మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ - బెల్లంపల్లి ఎసిపి రవికుమార్

**మందమర్రి టౌన్, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్.**

డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరి కృషి, సహకారం అందించాలని బెల్లంపల్లి ఎసిపి రవికుమార్, ఏరియా జిఎం మనోహర్ అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో మత్తుపదార్థాల నిర్మూలనకై అవగాహన సదస్సు నిర్వహించి ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై ఎస్ రాజశేఖర్ డ్రగ్స్ నిర్మూలనకై విద్యార్థులు, యువకులచే ప్రతిజ్ఞ చేపించారు. రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు ఆదేశాల మేరకు మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపీఎస్ ఉత్తర్వుల ప్రకారం సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలనకై విద్యార్థులకు పలు అవగాహన కార్యక్రమాలు, వ్యాసరచన పోటీలు, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల నుండి మొదలైన ర్యాలీ మార్కెట్ ప్రాంతం గుండా సాగి సింగరేణి మైదానం వరకు పెద్దఎత్తున అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీకి ముఖ్య అతిథులుగా బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, సింగరేణి ఏరియా జిఎం ఎ మనోహర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాలు నిర్మూలనకు ప్రజలు అందరూ సహకరించాలని, సమాజంలో ఒక వ్యక్తి చెడు వ్యసనాలకు అలవాటు పడితే వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు ఎప్పటికప్పుడూ వారిలో వస్తున్న మార్పులను గమనించాలని, ప్రాథమిక స్థాయిలో గుర్తించినట్లతే వాటి బారి నుంచి వారిని కాపాడవచ్చని అన్నారు. ఇలాంటి సామాజిక సమస్యను రూపుమాపడంతో అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావల్సి వుంటుందని, ఇందులో భాగంగా ఎవరైన గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం. లాంటి చర్యలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం అంధించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, గంజాయి రహిత ప్రాంతంగా పట్టణం గుర్తింపబడటంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యువత గంజాయి, మత్తుపదార్థాల బారిన పడకుండా వారి భవిష్యత్తు దృష్యా మత్తు పదార్థాల సరఫరా, ఉత్పత్తి చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపి వారి మీద కేసులు పెట్టడంతో పాటు సస్పెక్ట్ షీట్లు కూడా ఓపెన్ చేయడం జరుగుతుందని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎ మనోహర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు అందరు సహకరించాలని, గంజాయి నిర్మూలన మన అందరి బాధ్యత అని, డ్రగ్స్ వ్యాప్తిని అరికట్టడంలో తామందరం స్వచ్ఛందంగా పాల్గొంటామని, డ్రగ్స్ నిర్మూలన కోసం తాము కూడా కట్టుబడి పోలీసులకు సహాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాసిపేట ఎస్సై ప్రవీణ్, మందమర్రి ఎస్సై ఎస్ రాజశేఖర్, రామకృష్ణాపూర్ ఎస్సై జి రాజశేఖర్, దేవపూర్ ఎస్సై ఆంజనేయులు, లయన్స్ క్లబ్ సభ్యులు సొతుకు సుదర్శన్, సింగరేణి అధికారులు, యువకులు, పుర ప్రముఖులు, క్రీడాకారులు, విద్యార్థులు, మందమర్రి సర్కిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.